నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో పలువురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను శనివారం ఎస్సై సుధాకర్ అందజేశారు. రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన లింగాల కౌసల్య, తోట నిలేష్, అన్నారం గ్రామానికి చెందిన జల్లగడుగుల రాజయ్య సెల్ ఫోన్లను పోగొట్టుకొని, మరుసటి రోజు బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సీఈఐఆర్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ఎస్సై అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కతజ్ఞతలు తెలిపారు.



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్సై సుధాకర్

31లోగా లక్ష్యం పూర్తి చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి డెస్క్

రైస్ మిల్ యజమానులు ఈనెల 31 లోగా తమ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల పరిధిలో శనివారం పలు రైస్ మిల్లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. లక్ష్యాలు పూర్తి చేయని మిల్లుల యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లక్ష్యాలు పూర్తి చేయని యజమానులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, జిల్లా పౌర సరఫరా సంస్థ మేనేజర్ అభిషేక్ సింగ్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

సంబురాల సంక్రాంతి

- నేడు భోగి
- మార్కెట్‌లకు పండుగ కళ
- జోరుగా గాలిపటాలు, రంగవళ్లుల విక్రయాలు
- సొంతూర్లకు వెళ్తున్న పట్టణ వాసులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ఆర్మూర్/బోధన్

రైతన్నల సౌభాగ్యానికి, గ్రామీణ పల్లె వాతావరణానికి అన్ని వర్గాల వారి సంక్రాంతి పండగ వచ్చింది. పండగ సమయంలో ఇంటికి పుట్లకొద్దీ చేరిన ధాన్యం నుంచి రైతు తనకు సేవ చేసిన, సాయం చేసిన వర్గాల వారికి వడ్లు పోస్తారు. మరికొన్నిచోట్ల కొత్త బట్టలు సైతం పెడతారు. హరిదాసుల కీర్తనలు.. డు డు బసవన్నల ఆటలు. సంక్రాంతి వచ్చిందంటే చిన్న పెద్ద తేడా లేకుండా చిన్నారులు మహిళలు ముగ్గులు వేసేందుకు పోటీ పడుతుంటారు. ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులతో అలంకరిస్తారు. మూడు రోజుల ముచ్చటైన పండుగ నిర్వహించుకునేందుకు చిన్నాపెద్ద ఉత్సాహం కనబరుస్తున్నారు. దీంతో మార్కెట్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఒక వైపు రంగవళ్లులు, మరోవైపు గాలిపటాలు, ఇంకో వైపు నోముల సమగ్రి కొనుగోలు దారులతో రోడ్లు కిటకిటలాడుతున్నాయి.

సంక్రాంతి అనగానే ముందుగా చిన్నపిల్లలు యువకులు పెద్దలు గాలిపటాలు ఎగరవేసేందుకు ఎంతో ఆసక్తి కనబరుస్తుంటారు. నగరంలోని ప్రతి గల్లీలోను గాలిపటాలు ఎగురవేసి దుకాణాల వెలిశాయి. ప్రతి కాలనీలలో ఉండేవారు గాలిపటాలు ఎగరవేయడానికి ఎంతో ఆసక్తికరంగా చూస్తున్న సందర్భంలో నిజాంబాద్ నగరంలోని పెద్ద బజారులో ముఖ్యంగా ఎక్కువ మొత్తంలో పెద్ద మొత్తంలో గాలిపటాల విక్రయాలు జరుగుతున్నాయి. ఆ ప్రాంతంలో ఎంతో సందడిగా మారింది. అక్కడ గాలిపటాలు డజన్‌కు 80, 100, 120, 150, 200, రూపాయల చొప్పున అమ్ముతున్నారు. గాలిపటం ఎగరవేయడానికి కావలసిన సామాగ్రి చేరాక, మాంజా ఇక్కడ విక్రయాలు చేపడుతున్నారు. మాంజాలు 200 రూపాయలకు 50 గ్రాముల చొప్పున అదేవిధంగా చెరకలు ఒక్కోటి 80 , 100, 130, రూపాయలకు విక్రయిస్తున్నారు. గాలిపటాలను ప్రత్యేకంగా తయారు చేసిన



నిజామాబాద్ నగరంలో గాలిపటాల కొనుగోళ్లు

వాటిని హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి తెప్పించినట్టు విక్రయదారులు తెలిపారు. పిల్లలను ఆకట్టుకునేందుకు టామ్ అండ్ జెర్రీ, చోటా భీమ్, డోరా బుజ్జి వంటి బొమ్మలతో గాలిపటాలని తయారుచేసి ఆకర్షితులను చేస్తున్నాయి.

మరోవైపు సంక్రాంతి పండగ అంటే మహిళా మణులకు మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళే కార్యక్రమంలో భాగంగా వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి సంబురపడుతుంటారు. చుట్టుపక్కల వారితో పోటీ పడి మరి ముగ్గులు వేస్తుంటారు. ముగ్గులు, నోములు నోచుకోవడానికి బజారులో ముగ్గు పిండి కిలో 10 రూపాయలకు, రంగుల ముగ్గులు 10 రూపాయలకు పావుకిలో చొప్పున విక్రయిస్తున్నారు. అదేవిధంగా నోములు నోచుకునేవారు నోములు ఇచ్చుకునేవారు 50 రూపాయల కిలో చొప్పున చక్కెర బెండ్లను కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా 70, 80 రూపాయలకు నోములు 5, 9, 13 చొప్పున కొనుగోలు చేసి పనిలో పడిపోయారు.

చిన్నారులకు భోగి పళ్లు

ఉమ్మడి జిల్లాలలోని సంక్రాంతి వేడుకలలో ముఖ్యమైనది భోగిపండ్ల సంబరం. సంక్రాంతి సంబరాలలో మొదటి రోజు వచ్చే పండుగ భోగి. ఆంగ్ల సంవత్సరంలో 13వ రోజు వస్తుంది.. ఈసారి లీపు సంవత్సరం ఫిబ్రవరి 29 అనగా ఈసారి 14వ రోజు వస్తుంది. భోగి నాడు సాయంత్రం పెద్దలు తమ ఇంట్లోని



ఆర్మూర్‌లో చిన్నారిపై రేగుపండ్లు పోస్తూ..

చిన్నారుల తలపై రేగు పళ్ళు పోస్తారు. ఈ భోగి పండ్ల కోసం రేగు పండ్లు, చెరుకు గడలు, జామ పండ్ల ముక్కలు కలిపి కొన్నిచోట్ల ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోస్తారు. మరికొన్ని చోట్ల వివాహం అయ్యేంతవరకు సైతం పోస్తారు. సాయంత్రం చుట్టుపక్కల వాళ్లను పిలిచి పిల్లలకు హారతి ఇచ్చి గుప్పిట నిండా భోగిపళ్ళని తీసుకొని తల మీదుగా పోస్తారు.

జోరుగా గాలిపటాల విక్రయాలు

బోధన్ : సంక్రాంతి పండగ సందర్భంగా బోధన్ పట్టణంలో పలు ప్రాంతాలలో గాలిపటాల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులు, పిల్లలే కాకుండా పెద్దలు సైతం సరదాగా గాలిపటాలు ఎగురవేస్తూ కుటుంబ సభ్యులతో పండగ చేసుకుంటున్నారు. దాంతో శనివారం బోధన్ పట్టణంలో యువకులు జోరుగా గాలిపటాలను కొనుగోలు చేస్తూ సందడి చేశారు. 5 రూపాయల నుండి 50 రూపాయల వరకు గాలిపటాల ధరలు ఉన్నాయని వ్యాపారులు తెలిపారు. గాలిపటాలు ఎగురవేయడానికి చైనా మాంజాను ప్రభుత్వ నిషేధించినా పలు ప్రాంతాలలో రహస్యంగా విగ్రహిస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా సంక్రాంతి పండగ వేళ గాలిపటాలను జాగ్రత్తగా ఎగురవేయాలని ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.



వివిధ రంగుల ముగ్గుల విక్రయాలు



నిజామాబాద్ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ



బోధన్‌లో తన కొడుకు కోసం పతంగులు కొనుగోలు చేస్తున్న తండ్రి

రాత్రికిరాత్రే ఇసుక డంపులు గాయబ్

నవతెలంగాణ-బిచ్కుంద

పుల్కల్ మంజీర పరివాహక ప్రాంతం నుంచి అనుమతుల పేరిట ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణాకు శుక్రవారం అధికారులు అనుమతి ఇవ్వడంతో కొందరు పుల్కల్ గ్రామ శివారులలో గ్రామ సమీపాన ఇసుక డంపులు వేసి రాత్రి సమయంలో లారీలు నింపి ఇసుకను తరలించారు. ఇసుక డంపులు వేసిన స్థలంలో శనివారం ఉదయం పరిశీలించగా అక్కడ ఇసుక డంపులు లేకపోవడం, ఇసుక డంపుల విషయం రెవెన్యూ అధికారుల దష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు అక్రమ ఇసుక రవాణా దారులు కుమ్మక్కై ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అనుమతుల పేరుతో జారీ చేసిన పర్మిట్లు సాకుగా చూపెడుతూ రాత్రి సమయాల్లో పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లు శుక్రవారం రాత్రి ఇసుక రవాణా చేస్తుండగా కొన్నింటిని పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించి మంజీర పరివాహక ప్రాంతాల నుంచి తరలిస్తున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



ఇసుక డంపును రాత్రి సమయంలో తరలింపు

గుప్తనిధుల కోసం తవ్వకాలు

- బర్దిపూర్‌లో కలకలం.. నలుగురి బైండోవర్

నవతెలంగాణ-బోధన్

నేటి హైటెక్ యుగంలో కూడా కొంతమంది శ్రమించకుండానే రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావాలని కలలు కంటూ మూఢనమ్మకాల బారిన పడి ఉన్నవి పోగొట్టుకుంటున్నారు. చివరికి పోలీసులకు చిక్కి కటకటాలపాలవుతున్నారు. బోధన్ మండలం బర్దిపూర్ గ్రామంలో ఓ పురాతన ఇంట్లో గుప్త నిధులు లభిస్తాయనే ఆశతో ఓ నలుగురు వ్యక్తులు తవ్వకాలు చేపట్టడంతో విశ్వాసనీయ సమాచారం మేరకు బోధన్ రూరల్ పోలీసులు నలుగురిని అదుపులో తీసుకొని తహసిల్దార్ గంగాధర్ ఎదుట బైండోవర్ చేశారు. బోధన రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. కూర మహేందర్ అనే వ్యక్తి ఇంటిలో బోయి పీరయ్య అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నారు. అయితే ఇంటి యజమాని మహేందర్, బోయి పీరయ్యలు గుప్త నిధులు లభిస్తాయేమో అన్న ఆశతో మల్కాజ్‌గిరికి చెందిన సీతారామ చారి సహాయంతో బోధన్‌కు చెందిన సాయిలు అనే వ్యక్తిని గుంత తవ్వడానికి కూలి పనికి తీసుకువచ్చి పనులు ప్రారంభించారు. దాంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూరల్ ఎస్సై నాగనాథ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని తవ్వకాలు జరుపుతున్న వారిని అదుపులో తీసుకొని బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం తహసిల్దార్ గంగాధర్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.



గుప్త నిధుల కోసం ఇంట్లో తవ్వకాలు

సిద్ధిరామేశ్వరాలయంలో నేడు భరతన్యాట్య ప్రదర్శన

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్‌లోని సిద్ధిరామేశ్వరాలయంలో ఈనెల 14న ఆదివారం సాయంత్రం 6 గంటలకు సిద్ధిరామేశ్వరాలయ ఆవరణలో జరిగే సిద్ది రామేశ్వర దేవస్థానం వద్ద ఓం నమో శివాయ, భరతనాట్య కార్యక్రమం కు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భిక్కనూర్ సిద్ది రామేశ్వరం ఆలయం వద్ద భరతనాట్యం ఏర్పాటు పనులను పరిశీలించారు. అతి ప్రాచీనమైన దేవాలయం అన్నారు. సాంస్కృతి సంప్రదాయాలను కాపాడడానికి కల ప్రదర్శన దోహదపడు తుందని పేర్కొన్నారు. దాతలు కావూరి కుటుంబం సహకారంతో కోనేరు ప్రాంగణంలో పునరుద్ధరణ పనులు చేపట్టారని చెప్పారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

జోరుగాసాగుతున్న జూదం

పోలీసులు పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యే ఫిర్యాదు..?

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్దకొడప్ గల్ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో పేకాట జోరుగా సాగుతోంది. ఈ విషయమై పోలీసుల దృష్టికి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. దీంతో ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుకు స్థానికులు జూదంపై ఫిర్యాదుచేశారు. ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసేంతవరకు చేరిందంటే స్థానిక పోలీసుల నిర్లక్ష్యం ఎంతగా ఉందో కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు వెంటనే స్పందించి స్థానిక పోలీసుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు అరికట్టాల్సిన పోలీసులను నిర్లక్ష్యంగా ఉండడంతో ప్రజలు తన దాకా విషయాన్ని తీసుకొచ్చారని ఇలాంటి తప్పిదాలు జరుగుతే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనితో ఎస్సై కొనారెడ్డి జూదం నిర్వహిస్తున్న వారికి ఇకపైనుండి జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించినట్టు సమాచారం. ఇకనుండి అయిన జూదం అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బిజ్జల్‌వాడిలో ఘనంగా ఉర్సు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బిజ్జల్‌వాడి గ్రామంలో సర్పంచ్ గౌళేయాదవ్ ఆధ్వర్యంలో ఉర్సు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భాజాభజంత్రిలతో కులమతాలకు అతీతంగా పాల్గొన్నారు. గ్రామలపెద్ద ఇంటి నుండి చాదర్ ఉరేగింపుగా నృత్యాలు చేస్తు దర్గా దగ్గరకు తరలి వచ్చారు. నియమనిష్టతో ఉదయం నుంచి పూజలు నిర్వహించి బెల్లం నైవేద్యంగా దర్గాకు ఎక్కించి వచ్చిన అథితులకు , గ్రామస్తులకు ప్రసాదంగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా రాత్రి ఖవ్వాలి, జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజ్జల్‌వాడి సర్పంచ్, కత్తల్ లాజి సర్పంచ్, గ్రామస్తులప తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్‌లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి విద్యానగర్ కాలనీలో సంక్రాంతి సంబరాలు రోటరీ పార్క్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు రాజన్న ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను పటేల్ కంపెనీ గృహ సముదాయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 82 మంది ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న వారిలో ప్రథమ బహుమతి ధ్రువి పటేల్, ద్వితీయ బహుమతి తనుజ, తృతీయ బహుమతి సౌజన్య, రెండు ప్రోత్సాక బహుమతులు తేజస్వి, ఎం.జి. గీతతో పాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజన్న, కార్యదర్శి విశ్వనాథం, కోశాధికారి వెంకటేషం, గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలి

- ఎన్నికల్లో చెప్పినట్టు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్

నవతెలంగాణ కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రం చుట్టుపక్కల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని భూములను స్వాధీనం చేసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కామారెడ్డి జిల్లా కేంద్రం చుట్టూ వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని గతంలోనే కొంతమంది గత అధికార పార్టీ నాయకులు ఆక్రమించుకుని సాగు చేస్తున్నారని విమర్శించారు. ఫామౌస్‌లు కట్టుకున్నారని వేలాది ఎకరాల భూములు ఉన్నాయని, వాటిని ఆక్రమించడానికి కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నట్టు గతంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపిలు విమర్శించాయని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, బిజెపి పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందాడని, కావున ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన ఆ పార్టీలు కామారెడ్డి చుట్టుపక్కల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించిన ఆ పార్టీ నాయకుల దగ్గర నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సాగుభూములు అయినటు వంటి వాటిని స్వాధీనం చేసుకొని భూమిలేని పేద ప్రజలకు భూములను పంచాలని, ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలకు, ప్రభుత్వ వైద్య రంగానికి అలాంటి భూములను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, స్థానికంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన బిజెపి పార్టీ ఎమ్మెల్యే వెంకట్రామరెడ్డి కలిసి ప్రభుత్వ భూములపై సర్వే చేయించి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని కోరారు. వారి వద్దనున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. దీనికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూములను పరిశీలిస్తామని అలాంటి భూములు గుర్తించి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తామని అవసరమైతే పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూ పోరాటాలు కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాంనాయక్, సురేష్ గోండ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

రైతులకు మెరుగైన మార్కెటింగ్ వసతి

నవతెలంగాణ-సదాశివనగర్

సిద్దిపేట్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు ఏర్పాటుచేసిన సమీకృత మార్కెట్ యార్డును సదాశివ నగర్ తాడ్వాయి గాంధారి మండలాలకు చెందిన పలువురు రైతులు ప్రజాప్రతినిధులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో పలు విషయాలు మాట్లాడారు. ఈ మార్కెట్ ఏర్పడిన తర్వాత తాము పండిస్తున్న కూరగాయలకు, మిర్చి పంటకు మంచి మార్కెట్ సౌకర్యం ఏర్పడిందన్నారు. తాము ఉదయం కూరగాయలు, మిర్చి తెచ్చిన వెంటనే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు కొనుగోలు చేస్తారని వారు తెలిపారు. తమకు ఇలాంటి సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఈ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన కూరగాయలకు ధర లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని ఈ మార్కెట్ ఏర్పాటు చేయడం వల్ల తమకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. కూరగాయలే కాకుండా ఈ మార్కెట్లో మేక గొర్రెల మాంసం కూడా లభిస్తుందని సిద్దిపేట వాసులు తెలిపారు. అదే కాకుండా ఇక్కడే చేపలు కూడా దొరుకుతాయని వారు వివరించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజలను ఆర్థికంగా ఎదగడానికే ఇలాంటి సౌకర్యం కల్పించారన్నారు. మూడు మండలాల రైతులతోపాటు తానాజీ రావు, మహేందర్ రెడ్డి, అడ్లూరు ఎల్లారెడ్డి అండ్ సదాశివనగర్ సింగిల్ విండో చైర్మన్లు సదాశివరెడ్డి, కమలాకర్ రావు, సదాశివ నగర్ మండల రైతుబంధు అధ్యక్షుడు ఏలేటిభూమిరెడ్డి, బీఆర్ఎస్ గాంధారి మండల అధ్యక్షుడు శివాజీ రావ్ ఎర్ర పహాడ్, సర్పంచ్ నర్సరెడ్డి, దేవాయిపల్లి వెంకట్రామిరెడ్డి, గోకుల్ తండా లింబాద్రి నాయక్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



మార్కెటింగ్ సదుపాయాలు పరిశీలిస్తున్న నాయకులు

పెచ్చులూడుతున్న స్కూల్

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం : జడ్పీటీసీ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని రామక్క పల్లి గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలను శనివారం జడ్పిటిసి సభ్యుడు మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో పై పెచ్చులు ఊడిపడ్డాయని, ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని ఆయన పేర్కొన్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట ప్రతాపరెడ్డి పరవా రెడ్డి భూపాల్ రెడ్డి తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలో విలేకరిగా విధులు నిర్వహిస్తున్న మాసంపల్లి గ్రామానికి చెందిన రాజు తల్లి పుష్పవ్వ అనారోగ్య సమస్యలతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాగిరెడ్డిపెట్ ప్రజా ప్రతినిధులు శనివారం ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత నెల 28న విలేఖరి రాజు తండ్రి అయినటువంటి రాములు అనారోగ్యంతో మృతి చెందారు. 15 రోజుల వ్యవధిలోనే తల్లి తండ్రి ఇద్దరు మృతి చెందడంతో శోకసంద్రంలో మునిగిన విలేకరి రాజును ప్రజా ప్రతినిధులు పరామర్శించి తమ సానుభూతి వ్యక్తపరిచారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ రాజుదాస్, జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, పలువురు సర్పంచులు ఉన్నారు.

ప్రజల కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలి

- భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు : కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజున ప్రజలు చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుతూ ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య చేపట్టుకోవాలని ఆకాంక్షించారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్ళకు పండగ సమయానికి చేరుకొని సందడిగా మారుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని.. ధాన్యం ఇళ్ళకు రావడంతో పాటు సిరిసంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకొనే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇళ్ళల్లో పిండివంటల తయారీతో సంక్రాంతి శోభను సంతరించుకొని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్తు వైర్లు, ఇళ్ళపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

ఫుట్‌బాల్ క్రీడాకారులకు అభినందన



నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం గ్రామానికి చేందిన ఫుట్‌బాల్ క్రీడాకారినులను ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి స్వగృహంలో శనివారం అభినందించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెండ్లు ఫుట్‌బాల్ క్రీడల్లో రాణిస్తూ తెలంగాణ జట్టుకు ఆడారు. ఇద్దరు కవల పిల్లలు కాగా.. మరో యువతి వీరి కంటే చిన్నది. ఇద్దరు ఎంఎస్ఆర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఒక్క అమ్మాయి ఎస్ఆర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ సందర్భంగా ఒలింపిక్ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఫుట్‌బాల్ కోచ్ నాగరాజ్‌తో మాట్లాడి వీరికి మంచి శిక్షణ ఇవ్వాలని, వీరికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. అలాగే మంచిగా చదువు కోవాలని సూచించారు.

మునిపల్లికి అయోధ్య అక్షింతలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని మునిపల్లి గ్రామానికి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామంలోకి తీసుకువచ్చి అందరికీ ఇంటింటికి పంపిణీ చేశారు. అయోధ్య అక్షంతలను గ్రామంలోని మహిళలందరూ మంగళహారతులతో ఆహ్వానిస్తూ గ్రామంలోనికి ఊరేగింపుగా వచ్చారు. ఈనెల 22న అయోధ్యలో జరుగుతున్న రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలోని కుటుంబాలన్నీ అయోధ్య అక్షింతలతో ఇంటిలోని పెద్దలతో అక్షింతలు వేయించుకోవాలని బ్రాహ్మణులు తెలిపారని కొలిప్యాక్ సాయిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.



అక్షింతలను తీసుకొస్తున్న వీడీసీ సభ్యులు

ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బోధన్



బోధన్ పట్టణంలోని బస్ డిపో సమీపంలో శుక్రవారం రాత్రి వేణు ప్రమాదవశాత్తు బోర్లపడడంతో మృతి చెందినట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ బస్ డిపో సమీపంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వేణు అనే వ్యక్తి మద్యం మత్తులో బోర్లపడడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వారు బోధన్ జిల్లా ఆస్పత్రికి తరలించగా.. ఆ వ్యక్తి అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. ఆయన వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా మృతునిది.. ఆంధ్రప్రదేశ్‌లోని కావలి ప్రాంతం చిరునామా ఉన్నట్లు తెలిపారు. అతని బ్యాగులో రూ.1500 నగదు మృతిని బంధువుల ఫోన్ నెంబర్లు ఉండడంతో వారికి సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీవో కొండా లక్ష్మణ్

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అధికారాలు వికసిత్ భరత్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 29 రాష్ట్రాల్లో దేశంలోని కోట్ల మందికి వివిధ రకాల పథకాలు అందిస్తున్న తీరును అయన ప్రజలకు వివరించారు. అటల్ పెన్షన్ యోజన, పీఎం స్వనిధి యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం జన ఆరోగ్య యోజన, పీఎం జన ఔషధి యోజన, సర్టికారత, పీఎం ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన, పౌష్టికాహార యోజన, పియం కిసాన్ యోజన, పియం కిసాన్ సమృద్ధి కేంద్రాలు, గరీబ్ కళ్యాణ్ యోజన ఇలా అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి వందల కోట్లతో కోట్ల కుటుంబాలకు ఆదుకున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రాజేష్, పంచాయతీ కార్యదర్శి సైఫొద్దీన్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు, ఐకెపి ఏపియం, బీజేపీ నాయకులు కర్క గంగారెడ్డి, పాల్తి గంగాదాస్, పెంటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంటు బెంచీల ఏర్పాటు



ఏర్పాటు చేసిన సిమెంట్ కుర్చీలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని హాసకొత్తూర్ చౌరస్తాలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద శనివారం ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంటు కుర్చీలను ఏర్పాటు చేశారు. మండల పద్మశాలి సంఘం తరపున ఈ సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసినట్లు మండలాధ్యక్షులు చింత తిరుపతి తెలిపారు. దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు బస్సుల కోసం వేసి చూసే సమయంలో వారికి సౌకర్యంగా కూర్చొని వేచి ఉండేందుకు వీలుగా రెండు సిమెంటు కుర్చీలను ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ముందు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. సిమెంట్ కుర్చీలను మండల పద్మశాలి సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల కోశాధికారి పోతు ధరణి కుమార్, మండల సభ్యులు చింత గణేష్, కమ్మర్‌పల్లి గ్రామశాఖ అధ్యక్షులు చింత శ్రీనివాస్, ఉప్లూర్ ఓం మార్కండేయ సంఘం అధ్యక్షులు పోతు లింగమూర్తి, బషీరాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు పద్మా రవి, కమ్మర్‌పల్లి శాఖ కార్యవర్గ సభ్యులు గట్టు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తపస్వి నిలయంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో శనివారం తపస్వి నిలయంలో మేల్విన్జోన్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదినం ఘనంగా నిర్వహించారు. తపస్వి విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మోహన్ దాస్ హేమలత దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మోహన్ దాస్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవ సంస్థగా పేరుగాంచిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ స్థాపనకు 1917లోనే మెల్విన్ జోన్స్ అంకురార్పణ చేశారు. గత శతాబ్ద కాలంగా నిరుపేదలకు నీడనిచ్చే స్థితికి చేరడం, నిస్వార్థసేవలను చేయడం, కంటి చూపు, పునరుద్ధరణ, పర్యావరణ పరిరక్షణ, రక్త అవయవదానం, డయాబెటిక్ అవగాహన, అన్నదానం, అనాథాశ్రమ సేవలు, వైద్య శిబిరాలు అనేక అత్యవసర సేవలను అందించుట, నిత్యం, సామాజిక సేవలు చేయడం హర్షదాయకమని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రుపాలి నర్సయ్య, అంబల్ల తిరుపతి, చెన్న రవి కుమార్, లోచర్ చంద్రశేఖర్, జ్ఞాని చావుల

నగదు రహిత వైద్యాన్ని అందించాలి

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఎలాంటి వాటా (కంట్రిబ్యూషన్) లేకుండా నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేటు, వైద్యశాలలో ఎలాంటి సీలింగు లేకుండా అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పెన్షనర్లను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసిందని ఫలితం అనుభవించిందని ఆయన అన్నారు. డిఏల విడుదల, పిఆర్‌సి తదితర దీర్ఘకాలంగా పెండింగ్‌లోనున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను



మాట్లాడుతున్న కృష్ణమూర్తి

పరిష్కరించేందుకు తక్షణమే సంఘాలతో సంప్రదింపులు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం నిర్మాణం, ఈపీఎఫ్ పెన్షనర్ల కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అదేవిధంగా మార్కెట్ కమిటీలలో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు గత మూడు నెలలుగా నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలలో పెన్షన్ చెల్లించలేదని, మార్కెట్ కమిటీలో పనిచేస్తున్న ఉద్యోగులకు రిటైర్డ్ ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పరిధిలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయరావు, జిల్లా అధ్యక్షులు కె.రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, ఉపాధ్యక్షులు లావు వీరయ్య, భోజరావు, జాయింట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, అశోక్, ఈపీఎస్ పెన్షనర్ల జిల్లా కన్వీనర్ అద్దంకి ఉషాన్, రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

- 6 గ్యారంటీల హామీనిచ్చి ఓట్లు వేయించుకుంది
- నిజామాబాద్ నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసాధారణమైన మోసపూరిత హామీలను ప్రజలముందు ఉంచి 6 గ్యారంటీలు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకుందని నిజామాబాద్ మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. శనివారం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అధ్యక్షతన 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత అన్నిరాజకీయ పార్టీలను ఒప్పించి, రాజ్యాంగ బద్ధంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కులమతాలకు అతీతంగా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా కేసీఆర్ పరిపాలనను అందించాడని తెలిపారు. ఈ 6 గ్యారెంటీలతో పాటుగా 420 హామీలు ప్రజలకు అందే



మాట్లాడుతున్న మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

వరకు తమ బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల పక్షాన పోరాటం చేస్తామని తెలియజేశారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేయాలని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులుగా ఆహ్వానిస్తూ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కిందన్నారు. తన హయాంలో 2014 నిజామాబాద్‌కు మెడికల్ కళాశాల, రెండు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, నందిపేట్‌లో సెజ్, రైల్వే లైన్ల అభివృద్ధి, నిజామాబాద్ ప్రజల చిరకాల కోరిక అయిన పసుపు బోర్డ్ తేవడానికి, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం పార్లమెంట్‌లో గళం విప్పి విశ్వప్రయత్నాలు చేసిన ఘనత కవితక్కకే దక్కుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత కవితక్కకే దక్కుతుందని వివరించారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డ్ అందుకున్న కవిత నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి కోసం 23.15 కోట్లు ఎంపీ లాడ్స్ ఖర్చు చేసిన ఘనత కవితక్కకే సాధ్యమైందని వివరించారు. కార్యక్రమంలో సుజిత్‌సింగ్ ఠాగూర్, బిఆర్ఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఎనుగందుల మురళి, నగర మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కరిపే రాజు, మాజీ నిజామాబాద్ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు సత్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం రాత్రి నిజామాబాద్ నగరంలోని శ్రీరామ గార్డెన్స్‌లో ఆర్యవైశ్య పట్టణ శాఖ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు సన్మాన కార్యక్రమం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట వాసవీమాత పూజ కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంఠేశ్వర్ ఆలయం నుంచి శ్రీరామ గార్డెన్స్ వరకు ఆర్యవైశ్య సోదరులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పేద ఆర్యవైశ్య కుటుంబ సభ్యులను వెలికితీసి వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజకీయంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తానని



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యానారాయణ

తెలిపారు. పేద ఆర్యవైశ్యుల కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మన చిరకాల వాంఛ కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈడబ్ల్యూఎస్ ఒక వరమని వివరించారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘాలకు ఇప్పటి వరకు తమ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. ఆర్యవైశ్య సోదరులు ఏర్పాటు చేసుకున్న సంఘాలకు నిధులు మంజూరు చేస్తానని వివరించారు. నగరంలో ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి మన సంఘం అభివృధికి సహకరించాలని కోరారు. నా గెలుపులో మీ పాత్ర మరువలేనిదని, ప్రతి ఒక్కరూ నా గెలుపునకు సహకరించారని తెలిపారు.

కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండా వీరశేఖర్, ప్రధాన కార్యదర్శి దేవత చంద్రశేఖర్, కోశాధికారి కాపర్తి వెంకటేష్, ఇల్లెందుల మమత ప్రభాకర్, సభ్యులు లభిషేట్టి శ్రీనివాస్, మామిడి రాజేందర్, సంతోష్, మహాకలి విజయ్, ప్రతాప్, పోచయ్య, విశ్వనాథం, మురళీదార్, రాజేందర్, పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

స్నేహితుల స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్



క్రికెట్ ఆడుతున్న ఇరు జట్లు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాసముందర్ గ్రామంలో మిలీనియం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో స్నేహితుల స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. శనివారం ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను వైస్ ఎంపీపీ కాలేజ్ శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిలియన్ ఫ్రెండ్స్ సభ్యులు మునిగంటి గంగాధర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన యాట రాజేష్, మనోహర్, గమ్మత్ రత్నాకర్ తమ స్నేహితుల స్మారకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. టోర్నమెంట్ విజేత జట్టుకు మొదటి బహుమతిగా రూ.5వేలు, రన్నర్ జట్టుకు రెండవ బహుమతిగా రూ.3వేలు అందజేయనున్నట్లు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులుగా రఘు, అజయ్, ప్రశాంత్ వ్యవహరిస్తున్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన గ్రామ సర్పంచ్ ఇంద్రాల రూప రాజు, ఉప సర్పంచ్ పేరం లింబాద్రి, సింగిల్‌విండో చైర్మన్ సామ బాపురెడ్డికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు క్రికెట్‌ను ప్రారంభించి క్రీడాకారులను వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్ పరిచయం చేసుకున్నారు. కాగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌గా హాసకొత్తూర్, కోనా సముందర్ జట్లు తలపడ్డాయి.

హిట్ అండ్ రన్ జీఓ కొట్టివేయాలి

- 2వ రోజు లారీ డ్రైవర్ల నిరసన



నిరసన నిర్వహిస్తున్న లారీ డ్రైవర్ల

నవతెలంగాణ-బోధన్

కేంద్ర ప్రభుత్వం డ్రైవర్‌లపై తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ జీఓ రద్దు చేయాలని కోరుతూ లారీ డ్రైవర్లు, ఓనర్లు శనివారం 2వ రోజు బోధన్ పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీపంలో లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డ్రైవర్లపై తీసుకొచ్చిన జీవో వలన తీరని నష్టం కలిగే అవకాశం ఉందని తమ ఆవేదన వ్యక్తం చేశారు.

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు లారీ డ్రైవర్లకు 10 సంవత్సరాలు జైలు శిక్ష, ఏడులక్షల జరిమానా విధించడం ఆ డ్రైవర్ నిరుపేద కుటుంబానికి తీరని వేదన అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి నితీన్ గడ్కరి దీనిపై ఈ జీఓ రద్దు చేసేలా తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆ జీఓను తొలగించే వరకు శాంతియుతంగా వాహనాలు గేర్ డౌన్ చేసి నిరాహార దీక్షలకు కూర్చుంటామని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో నాయకులు షేక్ అహ్మద్, సలీం ఛావూస్, షేక్ నాషీద్ పాషా, షేక్ బాబు, షేక్ ఖాజా, మహమ్మద్ సాజిద్ ఖాన్, అబ్దుల్ ఖాదీర్, సయ్యద్ ఫరూక్ అలీ పాల్గొన్నారు.

ప్రభుత్వ అధ్యాపకుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ధర్పల్లి

తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో వెలిసిన 2024 క్యాలెండర్‌ను డీఐఈవో రఘురాజ్ చేతుల మీదుగా శనివారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వార్షిక పరీక్షలకు సంసిద్ధులను చేయవలసిన బాధ్యత అధ్యాపకులపై ఎంతైనా ఉందని సూచించారు. కొత్తగా క్రమబద్ధీకరణ అయిన అధ్యాపకులు కళాశాల పట్ల అలాగే విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధ, ప్రతి సంవత్సరం ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి, గ్రామగ్రామన ప్రభుత్వ కళాశాలలోని చదువుపై విద్యార్థులతోపాటు వారి తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించే విధంగా కృషిచేస్తున్న విధానం హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే కళాశాలలో మౌలిక సదుపాయాల్లో వారు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని గుర్తిస్తూ ప్రసంశించారు. ఎల్లప్పుడూ విద్య బోధన పట్ల, కళాశాల మౌలిక వసతుల పరిష్కార దిశగా ఇలాగే కొనసాగించాలని ఆకాక్షించారు. ప్రతి సంవత్సరంలాగా ఈసంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ మీడియట్ అధ్యాపకుల సంఘం అధ్యకుడు మామిడి విట్టల్, ఉపాధ్యక్షుడు రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసెల శ్రీనివాస్, జోహాన్, సాయి ప్రసాద్, జిల్లాలోని ఆయా మండలాల్లోని అధ్యాపక బృందం పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఐఈవో

3 విప్లవ పార్టీల ఐక్యత మహాసభల పోస్టర్స్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిరికొండ

ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడానికి 3 కమ్యూనిస్టు విప్లవ పార్టీల ఐక్యత కార్మిక కర్షక విద్యార్థి మేధావులకు స్ఫూర్తిదాయకంగా నిలవనుందని సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ అన్నారు. సిరికొండ ప్రజాపంథా కార్యాలయంలో శనివారం మార్చి 3,4,5 తేదీల్లో జాతీయస్థాయి 3 విప్లవ పార్టీల ఐక్యతా మహాసభల వాల్‌పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీలు ఏర్పాటైన నాటినుంచి అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటుందని, తద్వారా అనేక చీలికలు రావడంతో దేశంలో బలమైన విప్లవోద్యమం నిర్మాణం కాలేకపోయిందని ఆయన అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంతాన్ని అనుభవించుకుని ప్రజాఉద్యమాన్ని నిర్మించటమే శాస్త్రీయ మార్క్సిజమని అన్నారు. అతివాద, మితవాద పోకడలు విప్లవోద్యమానికి నష్టమని తెలిపారు. దేశంలో సరైన విప్లవ పంథా రూపొందించడం కోసం 3 కమ్యూనిస్టు పార్టీలు ఐక్యత చర్చలు జరిపి ఒకే పార్టీగా ఏర్పడాలని భావించాయని అందుకుగానూ దేశంలో 14 రాష్ట్రాలలో ఉన్న పీసీసీ సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, సిపిఐఎంఎల్ అర్‌ఐలు ఒకే పార్టీగా నిర్మాణం కావడం కమ్యూనిస్టు పార్టీలకు ఒక ముందడుగుగా భావించాలని అన్నారు. ఈ మహాసభలకు కార్మికులు కర్షకులు విద్యార్థులు మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ఆర్థికంగా హార్థికంగా సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనీష్, డివిజన్ నాయకులు బి.బాబన్న, దామోదర్, దువ్వూరి సాయిరెడ్డి, మండల నాయకులు రమేష్, కిషోర్, లింబన్న, గంగమల్లు, నరేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

అయోధ్య పూజిత అక్షంతల వితరణ

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీవాసులకు అయోధ్య పూజిత అక్షంతల వితరణ కార్యక్రమం శనివారం చేపట్టినట్లు అక్షంతల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల 22న అయోధ్యలో రామ మందిర నిర్మాణ ప్రారంభోత్సవం నేపథ్యంలో మండల కేంద్ర గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ వార్డులు , బుడగ బుడగ జంగం కాలనీలలో కాలనీవాసులు , మహిళలు , యువకులు భక్తిశ్రద్ధలతో రామ నామ కీర్తనలు ఉచ్చరిస్తూ ఇంటింటికి అక్షంతల వితరణ పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ రాజ్ , అంబదాస్ కాలనీవాసులు పాల్గొన్నారు.



అక్షింతల వితరణ చేపడుతున్న పలువురు

పాదయాత్ర చేసిన ఆరవ వార్డు కౌన్సిలర్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు కౌన్సిలర్ పొద్దుటూరి మురళీధర్ రెడ్డి శనివారం పట్టణం నుంచి లింబాద్రి గుట్ట వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ వార్డులో నెలకొన్న సమస్యలను నిస్వార్థంగా తీర్చినానని, కాలనీ వాసులు సైతం పాదయాత్రలో పాల్గొన్నట్టు తెలిపారు.





క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రతాప్‌రెడ్డి

మండలస్థాయి వాలీబాల్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో శనివారం మండల స్థాయి వాలీబాల్ క్రీడలను మాజీ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ముక్కర ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రతి ఏటా సంక్రాంతి వేడుకల్లో భాగంగా ముస్తాపూర్ గ్రామంలో ప్రతాపరెడ్డి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు ముందుకొచ్చి క్రీడలు నిర్వహించేవారు. ఇందులో బాగంగానే ఈసారి రెండు రోజులపాటు వాలీబాల్ క్రీడలను నిర్వహించనున్నారు. మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో 22 జట్లు పాల్గొన్నాయి. ప్రారంభం ఆట మోతే వర్సెస్ రాంపల్లి క్రీడాకారులను ప్రతాపరెడ్డి గ్రామ పెద్దలు క్రీడాకారులతో కరచలం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యతను చాటుకోవడానికి చక్కటి వేదిక అన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, నస్కంటి కాంతం నరేష్, సిద్దు, సైదులు గ్రామస్తులు క్రీడాకారులు ఉన్నారు.

డీఎస్పీకి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి (లింగంపేట్)

ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్‌కు శనివారం ఆయన కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు లంబాడీల ఐక్యవేదిక జిల్లా ఇంచార్జ్‌లు కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. డిఎస్పీగా శ్రీనివాస్‌కు ఉత్తమ సేవ పథకం రావడం జరిగింది. దీంతో నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. శాంతి భద్రతల రక్షణలో ప్రధాన పాత్ర పోషించాడన్నారు. సన్మానం చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, రచయిత అట్కురి బబ్లూ లంబడిలా ఐక్యవేధికా జిల్లా ఇంచార్జ్ అనిల్ నాయక్, నాయకులు చందు, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



డీఎస్పీని సన్మానిస్తున్న నాయకులు



పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న నాయకులు

బలమైన విప్లవోద్యమానికి విలీనం

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి 3 విప్లవ కమ్యూనిస్ట్ పార్టీలు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ ఎంఎల్ పీసీసీ, సిపిఐ ఎంఎల్ ఆర్ఐల, ఐక్యత విలీన మహా సభలు జరుగడం కార్మిక, కర్షక, విద్యార్థి మేధావులకు స్ఫూర్తిదాయకంగా నిలవనుందని సిపిఐ, ఎంఎల్ ప్రజాపంథా కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకష్ణ అన్నారు. శనివారం కామారెడ్డిలో జాతీయస్థాయి 3 విప్లవ పార్టీల ఐక్యతా మహాసభల వాల్ పోస్టర్స్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీలు ఏర్పాటైన నాటినుంచి భౌతిక పరిస్థితులకు అనుగుణంగా సరైన పంథా కార్యక్రమాన్ని ఆచరణ నిర్మాణ, సమస్యలను ఎదుర్కొంటుందని తద్వారా అనేక చీలికలు రావడంతో దేశంలో బలమైన విప్లవోద్యమం నిర్మాణం కాలేకపోయిందని ఆయన అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంత ఆచరణతో ప్రజా ఉద్యమాన్ని నిర్మించటమే శాస్త్రీయ మార్క్సిజమని అన్నారు. కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా నాయకులు జి.ప్రకాష్, జి.సురేష్ నాయకులు బి.కిషోర్, అనీష్ తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతిలెన్నొచ్చినా.. సంబురం లేదు



- ధరల పెరుగుదలతో సామాన్యుడి విలవిల..
- కొత్త ప్రభుత్వమైనా ఆదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ-ఆర్మూర్

సంక్రాంతి వచ్చిందే తుమ్మెద ... సంబరాలు తెచ్చిందే తుమ్మెద ..అని పాడుకోవలసిన సందర్భంలో అదుపులో లేని నిత్యవసరాల ధరలు, అందుబాటులో లేని కూరగాయల ధరలతో ఏం కొనేటట్లు లేదు ఏం తినేటట్లు లేదు నాగులో నాగన్న అని పాడుకొనే పరిస్థితులు దాపురించాయి. సంక్రాంత్రి ముఖ్యంగా పిండి వంటలకు సంబంధించింది.. అయితే ఈసారి పెరుగుతున్న ధరలు ఒకవైపు, మారుమూల గ్రామాల్లో కరువు కాటకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎన్నో కష్టాలను తెచ్చిపెట్టాయి. పండగ పూట పిల్లలకు నాలుగు అప్పాలు చేసి పెడదామన్నా చేతిలో చిల్లిగవ్వ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఎందరో ఉన్నారు.





మూడు రోజుల పండగ..

పల్లెకు పండగ కళ వచ్చింది. సంక్రాంతి పండుగ కోసం వరుస సెలవులు రావడంతో బతుకు తెరువు కోసమో, ఉద్యోగాల కోసమో, ఉన్నత చదువుల కోసమో ఎక్కడెక్కడికో వెళ్లిన వారంతా సొంత గ్రామాలకు చేరుకున్నారు. దీంతో పల్లెల్లో సందడి ఏర్పడింది. ఎక్కడ చూసినా పండగ వాతావరణం కనిపిస్తుంది. మూడు రోజుల పాటు అనగా నేడు భోగి, మకర సంక్రాంతి, కనుమ, పండుగలు జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లా అంతట సంక్రాంత్రి నోముల కోసం మహిళలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు స్థిరపడ్డ ప్రాంతాల్లో సంక్రాంతి పండగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.



చుక్కల్లో నిత్యవసరాలు...

మధ్యతరగ తి, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పప్పుల ధరలు నిప్పుల మండుతున్నాయి. కందిపప్పు కిలో180, పెసరి పప్పు కిలో130, మినవ పప్పు కిలో140 పలుకుతున్నవి. జిల్కర కిలో500, నువ్వులు కిలో240, నూనెలు లీటరుకు100 పైగా, సన్న బియ్యం పాతవి రూ.4000 పలుకుతున్నవి. ఎల్లిపాయల ధర కిలో280కి చేరుకుంది. ఉల్లిగడ్డలు రూ.100కు మూడు కిలోలు ఇస్తున్నారు. పచ్చిమిర్చి, బీరకాయ, పెద్ద చిక్కుడు ధరలు కిలోకు 40కి పైననే ఉన్నవి.

అప్పు చేస్తేనే తినేది..

ఇలా పెరిగిన ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. నెల జీతంపై ఆధారపడిన కుటుంబాలు పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధరలకు అనుగుణంగా జీతాలు పెరగకపోవడంతో నెల జీతంతో ఖర్చులను ఎలా సర్దుబాటు చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన సంక్రాంతి పండుగను ఎలా చేసుకోవాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొత్త ప్రభుత్వంలోనైనా పేదల సమస్యలు తీర్చాలి..



మార్కెట్కు వెళ్లి ఏది కొందామన్న ధరలను వింటే భయమేస్తుంది. ఇంటి కిరాయిలు, కిరాణం సామాను. పాలు లెక్కగడితే సంపాదన ఏమత్రం ఖర్చులకు సరిపోతలేదు. కొత్త ప్రభుత్వంలోనైనా పేదల సమస్యలు తీర్చాలి.

కళ్యాణి, స్థానికురాలు

కూలి పనులతో పండగ సంబరమే లేదు..



గత 40 సంవత్సరాల నుంచి కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాం. సొంత ఇల్లు కానీ స్థలం కానీ లేదు. ఇలాంటి సంక్రాంతిలు ఎన్నో వస్తు పోతున్నవి. మా బ్రతుకులు మారడం లేదు.

కర్రే గంగాధర్, మామిడిపల్లి,ఆర్మూర్

సీఎం చిత్రటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్రత్యేక బడ్జెట్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ ద్వారా కేటాయించారని, కేవలం విద్యాభివృద్ధికి నిధులు కేటాయించినట్టు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో సీఎంతో పాటు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మద్నూర్

కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకుంటుందని ఆ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు గజానంద్ పటేల్ తెలిపారు. డోంగ్లి మండలంలోని దోతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వీరేశం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతు న్నాడు. శనివారం ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యకర్తలు బాధలో ఉన్నప్పుడు ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.

క్రికెట్ కిట్ పంపిణీ

నవతెలంగాణ-మద్నూర్

క్రీడల్లో అన్ని ఆటల కంటే పిల్లల్లో క్రికెట్ ఆట ఆనందాన్ని కలిగిస్తుందని ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు బసవరాజ్ పటేల్ తెలిపారు. మద్నూర్ మండలంలోని చిన్న ఎక్లార గ్రామంలో శనివారం యువకులకు క్రికెట్ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులకు క్రికెట్ ఆట ఎంతో ఆనందాన్ని ఉత్సవాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు చిన్నారి యువకులు పాల్గొన్నారు.

ముగిసిన సప్తహ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని నాగల్ గావ్‌లో వారం రోజులుగా కొనసాగిన సప్తహ శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పెద్ద ఎడ్గి సర్పంచ్ అసప్పత్ వార్ వినోద్‌తో పాటు గ్రామనాయకులు పాల్గొన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో రోజుకో విధంగా భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భజనలు, కీర్తనలు చేసి యువత సన్మార్గంలో నడుచుకోవాలని, చెడు వైపు వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లాలని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కీర్తన్‌కర్‌లు ప్రసంగాలు చేశారు. వారం రోజుల తరువాత ముగింపులో మహ అన్నదానం చేపట్టారు. అథితులకు సాంప్రదాయంగా సత్కరించారు. కార్యక్రమంలో మాలదారులు , తదితరులు పాల్గొన్నారు.



ఉర్సులో పాల్గొన్న గ్రామస్తులు



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ జగన్నాథరెడ్డి

సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలి

నవతెలంగాణ-బిచ్కుంద

తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ ఎంఈఎస్ ఏ) బాన్సువాడ డివిజన్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను శనివారం బాన్సువాడ డీఎస్పి జగన్నాథ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పి జగన్నాథరెడ్డి మాట్లాడుతూ.. (టీఎస్ ఎంఈఎస్ ఏ) సభ్యులు ఉద్యోగుల సమస్యలతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు కూడా చేసి సంఘానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. మైనారిటీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా (టీఎస్ ఎంఈఎస్ఏ) డివిజన్ అధ్యక్షులు వహాబ్ మాట్లాడుతూ.. మైనారిటీ ఉద్యోగుల సమస్యలపై అహర్నిశలు కష్టపడుతున్న తెలంగాణ రాష్ట్ర టీఎస్ ఎంఈఎస్ఏ అధ్యక్షులు ఫరూక్ అలాగే, కామారెడ్డి అధ్యక్షులు బషీర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కార్యక్రమంలో మైనార్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాన్సువాడ అధ్యక్షులు సయ్యద్ వహాబ్, కార్యదర్శి సయ్యద్ హాజీ, కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్, అసోసియేట్ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్, యూనియన్ సభ్యులు తాహిర్ అలీ, కలీం, షోయబ్ అమేర్, రజాక్, అహ్మద్, అక్బర్, షాహిద్, విజయ్, మైనారిటీ ఉద్యోగులు ఉన్నారు.

జహీరాబాద్ పార్లమెంట్‌పై

ప్రధాన పార్టీల ఫోకస్



- పోరుకు సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు
- టికెట్ల వేటలో పలువురు ఆశావాహులు
- బరిలోకి రాజకీయ వారసులు
- పోటాపోటీగా సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-లింగంపేట్

జహీరాబాద్ పార్లమెంట్ స్థానంపై ప్రధాన పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఎట్టి పరిస్థితిలోనూ జహీరాబాద్ పార్లమెంట్ సీటు కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఇప్పటికే పార్టీలో కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, వ్యాపారవేతలు, శాస్త్రవేత్తలు, జహీరాబాద్ బరిలో దిగి పోటీ చేయాలని తపనతో ఉన్నారు. అందుకుగాను ఇప్పటికే కొందరు నాయకులు జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పోటాపోటీగా సేవా కార్యక్రమాలు చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రధాన పార్టీలో జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ కోసం పోటీ చేయడానికి అభ్యర్థులు పోటీ పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు బరిలోనికి రాజకీయ వారసులు రంగంలోకి దిగారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ అనుకూలమైన పవనాలు ఉండడంతో మెజార్టీ సీట సాధించడంపై కాంగ్రెస్ పార్టీ దష్టి పెట్టింది.

దేశవ్యాప్తంగా మారుతున్న రాజకీయ సమీకరణలకు అనుగుణంగా జాతీయస్థాయిలో ఇండియా కూటమికి ఈ ఎన్నికలు కీలకం కావడంతో కాంగ్రెస్ ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయిలో, నియోజకవర్గాల స్థాయిలో రాజకీయ సమీకరణతో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసింది.అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలు కీలకం అవడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీల్లో చెందిన పలువురు నేతలు ఆశావాహులు తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. మరో రెండు నెలల్లోపు ఎన్నికలు దగ్గర పడడంతో మూడు పార్టీలు జహీరాబాద్ పార్లమెంట్ పైపై దష్టి పెడుతున్నాయి. శాసనసభ ఎన్నికలు ఇచ్చిన ఫలితాలకు అనుగుణంగా అంచనాలు వేస్తూ ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు.

గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ స్థానం మదన్ మోహన్ రావు కేవలం 5వేల మెజార్టీతో ఓడిపోయింది. బీఆర్ఎస్ అభ్యర్థి బీబీ పటేల్ గెలుపొందారు. ఈ సారి జయరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మూడు పార్టీల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జహీరాబాద్ బరిలో రాజకీయ వారసులు..

జహీరాబాద్ పార్లమెంట్ బరిలో ఈసారి రాజకీయ వారసులు రంగంలోకి దిగుతున్నారు. ఎట్టి పరిస్థితులను జహీరాబాద్ టికెట్టు కోసం జాతీయ రాష్ట్ర స్థాయి నాయకులతో మంతనాలు జరుపుకున్నట్లు సమాచారం. మెదక్ మాజీ ఎంపీ కే. శేషులుఎ బాగారెడ్డి కుమారుడు జయపాల్‌రెడ్డి భారతీయ జనతా పార్టీ నుంచి బరిలోకి దిగేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ ఆలే నరేంద్ర కుమారుడు ఆలే భాస్కర్ బిజెపి పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర నాయకులతో మంతనాలు జరిపినట్లు సమాచారం. ఇరువురికి జహీరాబాద్ నియోజకవర్గంలో మంచి పట్టు ఉండడంతో బరికి దించేందుకు యోచిస్తున్నట్లు తెలిసింది.

మరోవైపు ఏలేటి సురేష్‌రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్‌పై గురి పెట్టారు. ఇప్పటికే కేంద్రా నాయకులతో మంతనాలు జరిగినట్లు సున్నిత వర్గాల ద్వారా సమాచారం. ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి సైతం ఆశిస్తూ కేంద్ర నాయకులతో మంతనాలు జరిపి సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బిచ్కుంద మఠాధిపతి సోమయ్యప్ప టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. పార్టీలు ఇప్పటికే రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో కార్యకర్తల సన్నాక సమావేశాలు ఏర్పాటు చేశారు.

జహీరాబాద్‌పై కాంగ్రెస్ కసరత్తు...

హైదరాబాద్ పార్లమెంటు స్థానాన్ని కైలాసం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కసరత్తు మదలుపెట్టింది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉండడంతో ఈసారి కైవసం చేసుకోవడానికి రూపకల్పన చేసింది. జహీరాబాద్ పార్లమెంట్ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్స్‌వాడ, జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి, జుక్కల్, అందోల్, నారాయణఖేడ్ నాలుగు అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్థానాన్ని ఎట్టి పరిస్థితులను దక్కించుకోవాలని ఇప్పటికే ఇన్‌చార్జిలు నియమించింది. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించి అధికారంలోకి రావడంతో అదే ఊపుతో ముందుకు వెళ్తుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు టిక్కెట్లు ఆశిస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ బరిలో బలమైన నాయకున్ని దించాలని యోచిస్తున్నట్లు సమాచారం. గ్రామస్థాయి నుంచి సర్వేతో పాటు బిజెపి, బీఆర్ఎస్ అభ్యర్థులను ఢీకొని సతున్న నాయకున్ని దించుతున్నట్లు తెలిసింది. జహీరాబాద్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కాంగ్రెస్ పార్టీ కసితో ఉంది.

హ్యాట్రిక్‌పై బీఆర్ఎస్ అడుగులు

జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని మూడోసారి దక్కించుకోవడానికి బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. రెండు పర్యాయాలుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పటేల్ గెలుపొందారు. ఇటీవల హైదరాబాదులో జహీరాబాద్ పార్లమెంట్ స్థాయి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహాలు చర్చించారు. ఒకవైపు అధికారంలో కోల్పోవడం కార్యకర్తలు నిరాశతో ఉండడం వారిని ఉత్తేజపరిచి ఎలాగైనా పట్టు సాధించాలని హ్యాట్రిక్ వైపు అడుగులు వేస్తుంది. మరోవైపు జహీరాబాద్ పార్లమెంట్ బరిలో అభ్యర్థిని మారుస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమనప్పటికిని పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీలు జహీరాబాద్ పార్లమెంట్‌పై దష్టి సారిస్తున్నాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
ఆదివారం | జనవరి 14, 2024 | www.navatelangana.com

అబ్బాపూర్ తండాలో అన్నదానం

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని అబ్బాపూర్ తండాలో బాదావత్ పరివారం ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతినెల రెండవ శనివారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ఒక్కో పరివారం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బాదావత్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్‌సింగ్, జగ్గారం, కైలాష్ నాయక్, ఏమ్లు తదితరులు పాల్గొన్నారు.



సందడిగా ఆర్టీసీ బస్టాండ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ శనివారం ప్రయాణికులతో సందడిగా మారింది. ఇతర ప్రాంతాల నుంచి వివిధ గ్రామాలకు వెళ్తున్న ప్రయాణికులతో రద్దీగా మారింది. పండుగ నేపథ్యంలో ఒకేసారి తమ స్వంత గ్రామాలకు ప్రజలు వెళ్లడంతో బస్సుల్లో కిక్కిరిసిపోయారు.



ప్రయాణికుల రద్దీతో సందడిగా మారిన బస్టాండ్

గోమాతల షెడ్డు నిర్మాణానికి దాతల విరాళాలు



షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట హనుమాన్ మందిరానికి సంబంధించిన గోమాతలకు షెడ్యూల్ నిర్మించడానికి దాతలు ముందుకు వచ్చారని ఆలయ కమిటీ చైర్మన్ సిరివేణి శంకర్ పేర్కొన్నారు. గోశాల షెడ్ నిర్మాణానికి కావలసిన పరికరాలను పరమకృష్ణ అందజేయగా, ఫినిషింగ్ వైర్ దాతగా సిద్దిపేట్ వాస్తవ్యులు సిద్ధార్థరెడ్డి విరాళాలను అందజేశారని ఆయన అన్నారు. శనివారం ఆ పనులకు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు మిద్దె శంకర్‌గౌడ్, గుంజే గంగాధర్, పెద్దరాజులు, మధుకర్, బైండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

మహిళ భవనం వద్ద నూతన బోరు తవ్వకం



బోరుతవ్వకం పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి జడ్పీటీసీ గడ్డం సుమన రవిరెడ్డి 15వ ఫైనాన్స్ నిధులతో మంజూరైన బోరు తవ్వకం పనులను బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చిలివేరి దాస్, ఎంపిటిసి లావణ్య రవితో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఇందల్‌వాయి మండలంలోని గన్నారం గ్రామంలోని మహిళ భవనం వద్ద ఏర్పాటు చేయాలని గతంలో మహిళలు జడ్పీటీసీ సుమన రవిరెడ్డి నుంచి కోరారు. దానిలో భాగంగానే శనివారం బోరు తవ్వకం పనులు జరిపినట్లు చిలివేరి దాస్ వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్, బొడ్డు గంగాధర్, కుంట గంగారెడ్డి, కుంట రాంరెడ్డి, బొడ్డు రాకేష్, వెంకట్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్ల కుంభకోణంపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న లారీ యూనియన్ అధ్యక్షులు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కొండాపూర్ కవిత రైస్‌మిల్ కుంభకోణంపై చర్యలు తీసుకోవాలని సిరికొండ లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు నరసయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం లారీ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండాపూర్ కవిత రైస్‌మిల్‌లో నిల్వ ఉన్న, ఏఎంసి గోదాంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వానికి బిల్లింగ్ చేసి ఇవ్వకుండా ధాన్యాన్ని ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఉన్నతస్థాయి అధికారులు విచారణ జరిపి ప్రభుత్వానికి ఇవ్వకుండా అక్రమంగా ధాన్యాన్ని తరలిస్తున్న మిల్లులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిరికొండ లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సందీప్, ప్రశాంత్‌రెడ్డి, కార్యదర్శి అనిల్, ఉప కార్యదర్శి మోహన్, లక్ష్మణ్, రమేష్ పాల్గొన్నారు.

టిప్పర్లు, జేసీబీ సీజ్

నవతెలంగాణ-మోపాల్/నవీపేట్

మండలంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మొరాన్ని తరలిస్తున్న మూడు టిప్పర్లను, జెసిబిని మోపాల్ పోలీసులు పట్టుకొని వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. అలాగే ఎవరైనా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మొరం గాని, ఇసుకను గాని తరలిస్తే ఆ వాహనాలను సీజ్ చేసి వాటిపై తగు కేసులు నమోదు చేస్తామని ఏఎస్ఐ రమేష్ తెలిపారు.

నవీపేట్ : మండల కేంద్రంలో అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న జెసిబి, టిప్పర్ స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ యాదగిరి గౌడ్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి అక్రమంగా మొరం తరలిస్తున్న ఒక టిప్పర్, జెసిబిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు తెలిపారు. మండలంలో అక్రమంగా మొరం, ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు.

నేడు గోదాదేవి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామంలో నేడు రంగనాథ స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు స్వామి వారి పూజ తొమ్మిది గంటలకు, గోదాదేవి కళ్యాణం మధ్యాహ్నం 12 గంటలకు, అన్నదానం సాయంత్రం మూడు గంటలకు స్వామివారి ఊరేగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పడగంటి గంగారెడ్డి, జక్కా సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా ఎదగాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రతి ఒక్కరూ శారీరక, మానసికంగా ఎదగాలని పి.ఓ.డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సంధ్య, పి.డి.ఎస్‌యూ, పి.వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కే అషుర్, సాయిబాబా అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పి.ఓ.డబ్ల్యు, పి.డి.ఎస్.యు, పివైఎల్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండల కేంద్రంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక ఉల్లాసానికి, రోజువారి పనులతో సతమతమవుతున్న మహిళలకు యువతకు క్రీడా పోటీల ద్వారా తమ ప్రగతిశీల ఆలోచనలతో, శారీరకంగా కూడా ఎదుగుతూ ఉంటారని అన్నారు. ఒక ఉల్లాస వాతావరణాన్ని, ప్రజలందరం సమానులే అనే భావానాన్ని చాటడానికి ఇది ఒక మంచి వాతావరణం అని కొనియాడారు. అదేవిధంగా ఈరోజు యువత, ప్రజలు ఫోన్లు ,ఆన్లైన్లో లాంటి వాటికి ఆకర్షితులై ఉన్న తరుణంలో క్రీడల ద్వారా వాళ్లలో ఉన్న ప్రగతిశీల భావజాలాన్ని పెంపొందించే విధంగా ఉండటం ముందుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న ప్రతి అభ్యర్థికి బహుమతులు అందజేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున ప్రగతిశీల శక్తులుగా మానసికంగా, శారీరకంగా ఎదగడానికి తోడ్పడే క్రీడల పోటీలను జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ మండల కార్యదర్శి మురళి, వాసరి మోహన్, పి.ఓ.డబ్లు. జిల్లా సహాయ కార్యదర్శి గౌర, లలిత శకుంతల , బాలమణి, రజిత, సమీన, శారద తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన వారికి బహుమతులు అందజేత

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

- పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్

నవతెలంగాణ-సిరికొండ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదవాలని పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (ఎస్ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత, సైన్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికైన సత్యశోధక్ విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువంటే కష్టంగా భావించకూడదని, ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఆధునిక పోటీ ప్రపంచంలో సవాళ్ళను అధిగమిస్తూ ముందడుగు వేయాలంటే ప్రతిభనే ప్రధానమని, ప్రతి ఒక్కరూ ప్రతిభా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో మంచి కంటే చెడు ఎక్కువ ఆకర్షిస్తుందని కానీ విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృథా చేయకుండా ఉపాధ్యాయులు బోధించిన విషయాలను శ్రద్ధగా వినడంతో పాటు ఆచరిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సల్మాన్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.బాలయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య లింగం, నాగేష్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న తాహెర్‌బిన్ హందాన్

పసుపు ఆకు నుంచి నూనె తయారు చేసే యంత్రానికి భూమిపూజ



యంత్రం ఏర్పాటు చేసేందుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఏర్గట్ల

పసుపు ఆకు నుంచి నూనె తయారు చేసే యంత్రాన్ని స్థాపించడం కోసం గుమ్మిర్యాల్ గ్రామంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ సభ్యులు, సర్పంచ్ సోమా రాజారెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పసుపు ఆకు నుంచి నూనె తయారు చేయడానికి యంత్రం విలువ 15 లక్షల రూపాయలు ఉంటుందని, ఇందులో మహిళ సంఘం సభ్యుల వాటా 2 లక్షల 50 వేలు ఉండగా ఫౌండేషన్ వారు ఆర్థిక చేయూతగా 12లక్షల 50వేలు అందించనున్నట్టు తెలిపారు. గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన మణికంఠ మహిళ గ్రూప్‌నకు యూనిట్ అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమా రాజారెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు బుక్యా రాజేష్, అఖిల, చెవుల మద్ది రాజేష్, మధు, చింత శ్రీనివాస్, సాయి, గ్రూప్ సభ్యులు సాయమ్మ, రాజవ్వ, లక్ష్మీ, యమున, రాధ, పద్మ, రాజక్క పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నవీపేట్

కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సాజిద్ అలీ, సర్పంచ్ ఆసోల్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆసోల్ల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి మహిళలు, రైతుల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకు ద్వారా రుణాలు, ఇన్సూరెన్స్, బీమా పథకాలను ప్రవేశపెట్టిందని, అలాగే వ్యాపార అభివృద్ధి కోసం 3లక్షల నుంచి 30 లక్షల వరకు రుణాలను తక్కువ వడ్డీతో ఇస్తుందని అన్నారు. అలాగే రైతులకు వ్యవసాయ పెట్టుబడితో పాటు ఎరువులలో సబ్సిడీని ఇస్తూ ఆదుకుంటుందని అన్నారు. అనంతరం డ్రోన్ ద్వారా పంటలకు రసాయన మందుల పిచికారీ పద్ధతిని ప్రత్యక్షంగా చేసి చూయించారు. కార్యక్రమంలో ఏపిఎం భూమేశ్వర్‌గౌడ్, కార్యదర్శి రవీందర్‌నాయక్, నవీన్‌రాజ్, బ్యాంకు అధికారులు, అంగన్వాడీలు, ఆశావర్కర్లు, ఐకెపి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్

నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజున ప్రజలు చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన మాట్లాడారు. ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళకు పండగ సమయానికి చేరుకొని సందడిగా మారుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని.. ధాన్యం ఇళ్ళకు రావడంతో పాటు సిరిసంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకొనే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొందని అన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇళ్ళల్లో పిండివంటల తయారీతో సంక్రాంతి శోభను సంతరించుకొని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్తు వైర్లు, ఇళ్ళపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణ క్షత్రియ సమాజ్‌లో ముగ్గుల పోటీలు

- విజేతలకు నగదు బహుమతులు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని చిన్నబజార్‌లోని లక్ష్మీనారాయణ మందిర ఆవరణలో క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు హజారి మదన్ మోహన్, భారడ్ గంగామోహన్, ముగ్గుల పోటీల కన్వీనర్ సాత్‌పుతే శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ పోటీలలో క్షత్రియ సమాజానికి చెందిన వందమంది యువతులు, విద్యార్థినిలు పాల్గొని ఆకట్టుకునే విధంగా రంగురంగుల ముగ్గులు వేశారు. న్యాయ నిర్ణేతలుగా హజారి అనసూయ, భారడ్ రమాదేవి, బొచ్కర్ వీణ, షికారి కమల, చౌహన్ ప్రతిభ, డీజే సులోచన వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలు 100 ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. కౌన్సిలర్లు సంగీత ఖాందేష్, అల్జాపూర్ రేవతి ప్రథమ బహుమతికి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ.2వేలు, తృతీయ బహుమతి వేయి రూపాయలు, కన్సోలేషన్ కింద ఇద్దరికి రూ.500 చొప్పున నగదు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న 95 మందికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ్ ఉపాధ్యక్షులు రెడ్డి ప్రకాష్, గటడి కిషన్, జెస్సు ఆనంద్, కోశాధికారి వైద్య సంజయ్, సంయుక్త కార్యదర్శులు హజారీ రమేష్, షికారి శ్రీనివాస్, సంతని విజయ్, బారడ్ రమేష్, సభ్యులు గట్టడి సత్యనారాయణ, బొబిడే గంగా కిషన్, డీకే శ్రీహరి, ఎస్ జి రాము, జెస్సు శ్రీనివాస్, స్వామి రాజ్, చౌల్ రాజ్ కుమార్, జుగ్గే సుధీర్, డమాంకర్ శ్రీనివాస్, పోహర్ విఠోబా, మాణిక్ ప్రవీణ్, ఖోడె శ్రీనివాస్, గటడి శ్రీనివాస్, కాందేశ్ సత్యనారాయణ, హజారి సతీష్, పోహర్ నవీన్, దొండి సుఖేష్ వర్మ, సాత్ పుతే గణేష్ గౌరవ్, భారడ్ బాలాజీ, కర్తన్ నవీన్, భారడ్ రమేష్, యువజన సమాజ్ మాజీ కార్యదర్శులు విశ్వనాథ్ శ్రీను రాజేష్, సాత్ పుతే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ముగిసిన ప్రజాపాలన ఆన్‌లైన్ దరఖాస్తులు

- ఎంపీడీవో రాములు నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 28నుంచి జనవరి 6వరకు గ్రామాల్లో ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్ కార్యక్రమం పూర్తయినట్లు ఎంపిడిఓ రాములు నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఇందల్‌వాయి మండలంలోని 23 గ్రామాలకు గాను 12,552 దరఖాస్తులు వచ్చాయని రేయింబవళ్లు పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి ఇతర అధికారులతో కలిసి ఆన్లైన్ కార్యక్రమం చేపట్టి సమయాని కంటే ముందుగానే పూర్తి చేయడంలో సఫలీకృతం అయ్యామని ఆయన వివరించారు. అనుకున్న సమయానికంటే ముందే పూర్తి చేయడానికి సహకరించిన పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఐకెపి ఇతర ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

ఉర్సు ఉత్సవాలకు
ముస్తాబవుతున్న పెద్దగుట్ట

- సౌకర్యాలు నిల్.. కలెక్షన్ ఫుల్
- ఈసారైనా దోపిడీని నిలువరించేనా..?

నవతెలంగాణ-వర్ని

సయ్యద్ షాదుల్లా హుస్సేన్ బాబా దర్గా బడా పహాడ్(పెద్దగుట్ట) పవిత్ర పుణ్యక్షేత్రంగా పేరు గాంచింది. కులమతాలకతీతంగా ఇక్కడకు హాజరై ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేస్తుంటారు. ఇక్కడ నిర్వహించే ఉర్సుకు ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి పక్కనున్న మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి సందర్శకులు విచ్చేస్తుంటారు. ఈ నెల 22,23,24 తేదీల్లో ఉర్సు నిర్వహించనున్నారు. అయితే వచ్చిన వారికి సౌకర్యాలు కల్పించడంతో వక్ఫ్‌బోర్డు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. నిధులు విడుదల వుతున్నా.. తూతూ మంత్రంగా సౌకర్యాలు కల్పించి అవకత వకలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి.



ఇక గుట్టపై దోపిడీ షరామామూలుగా కొనసాగుతూనే ఉందని, ఆ దోపిడీని అరికట్టాలని సందర్శకులు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ, హిందువు, సిక్కుల సోదరులకు బడపహాడ్ (పెద్ద గుట్ట) సయ్యద్ షాదుల హుసేన్ బాబా దర్గా పవిత్ర పుణ్య క్షేత్రంగా పేరు గాంచింది. ప్రతి ఏడాది దర్గా వద్ద మూడు రోజుల పాటు ఉర్సు నిర్వహిస్తుంటారు. ఈ నెల 22,23,24 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇందుకు దర్గాకు సంబంధించిన వక్ఫ్ బోర్డు నుంచి వచ్చే నిధులతో దర్గా పరిధిలో గల షాదుల బాబా దర్గా కు, మజీద్ కు, వక్ బోర్డు ఆఫీస్‌కు, ప్రధాన దర్గా తోరణాలకు కలర్ వేస్తారు. మిగతా చోట్ల కేవలం సున్నమే వేసి వదిలేస్తారు. మళ్ళీ ఉర్సు అప్పుడు రంగులను వేస్తారు. దీనితో పాటు ఉత్సావాలకు వచ్చే పకిర్లకు, భక్తులకు ఒక రోజు అన్నదానం చేస్తారు. ఇందుకు ఖర్చులను సైతం వక్ఫ్‌బోర్డు హైదరాబాద్ వారు సుమారు 12 నుంచి 15 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తారని సమాచారం. సందర్శకులకు ఇబ్బందులు కలుగకుండా దారులలో గుంత లను పుడుచుటకు మొరం, మహిళకు, పురుషులకు వేరు వేరు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తుంటారు. కానీ ఉర్సుకు పలు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. వీరికి సరిపడా వసతులను మాత్రం వక్ బోర్డు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కలిపించడంలో ప్రతి ఏటా విఫలం అవుతున్నారనేది ప్రధాన ఆరోపణ. ప్రతి ఏటా సున్నం వేసి ఎక్కువ ఖర్చులు చూపిస్తారని స్థానిక వర్కర్ల నుంచి ఆవేదనలు ఉన్నాయి. ఈ ఏటా కూడా భక్తులకు తాగునీరు, స్నానం గదులు, టాయిలెట్లలకు ఇబ్బందులు కలుగకుండా చూడటంతో పాటు దర్శనంకు వెళ్లే వారి నుంచి దోపిడీని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ధర్మశాల పున:నిర్మాణం మరిచారు..

గత ఏడాది ఉర్సు ఉత్సావాల అప్పుడు మాజీ స్పీకర్, ప్రస్తుతం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి భక్తులకు సంబంధించిన ధర్మాషాలను తిరిగి పున్హ నిర్మాణం చేయాలని అందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా మంజూరు చేస్తానని తెలిపారు. అయినా ఎక్కడ వేసిన గంగళి అక్కడే అన్న చందంగా మారింది. పేద ప్రజలు, పకిర్లు చలి నుంచి ఎండ నుంచి సౌకర్యం కల్పించాల్సిన వక్ఫ్ బోర్డు ధర్మశాలలు పూర్తిగా శిథిలవస్థలో ఉన్నాయి . రేకులు ఊడి పోయి, గోడలు కూలిపోయి మేకలకు, పశువులకు నివాసంగా మారాయి. వీటిని ప్రయివేటు వ్యక్తులు వాడుకొంటున్నారని ఆరోపణలు. భక్తుల నుంచి ఏటా కోట్ల రూపాయలు దర్గాకు చందాలు వచ్చినా సౌకర్యాలు మాత్రం అంతంతే. ప్రతి ఏటా అభివద్ధి చేస్తామని చెబుతున్నా.. అమలు మాత్రం కావటం లేదు. ఇది ఆసరాగా చేసుకొని ప్రవేట్ వ్యక్తులు అంగరంగంగా వైభవంగా గదులు, మూత్రశాలలు నిర్మాణం చేసుకొని వాటిని 2000 నుంచి అద్దెకు ఇచ్చి భక్తుల నుంచి డబ్బులు వసూల్ చేస్తున్నట్టు ఆరోపనలు వ్యక్తమవుతున్నాయి. పై వాటికే ఖర్చులు సరిపోలేదని పైగా వక్ఫ్ బోర్డు అధికారులు చివరి రోజులు కూలీలకు లెక్కలు ఇచ్చి తప్పుకుంటారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా భక్తులకు వసతులు కలిపించి, భక్తుల నుంచి దోపిడీ ఆపితే దర్గాకు సందర్శకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఏటికేడూ తగ్గుతూ వస్తుంది.